జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు కార్పొరేట్ వైద్యం

పుంగనూరు: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం మంగళంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ సల్మా ఆధ్వర్యంలో వైద్యులు సృజన, తేజశ్విని, కిరణ్మయి 160 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ అలయ చైర్మన్ నాగరాజారెడ్డితో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లతోపాటు మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారిని ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన వైద్యం అందించేందుకు పెద్ద ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నట్టు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రాజారెడ్డి, రామమోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో 310 మందికి వైద్య పరీక్షలు

పెద్దపంజాణి: మండలంలోని నిడిగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 310 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి వైద్యాధికారులు జయకుమారి సిన్హా, సాయి రాఘవేంద్ర, మురళి, నందిని, సురేష్ మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి, జెడ్పీటీసీ సుష్మకీర్తి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, మండల ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఎంఈఓ తులసీరామ్, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు అంజప్ప, దేవసేన, విశ్వనాథరెడ్డి, రాజా రెడ్డి, అమరనాథరెడ్డి, ఎంఆర్సీ సుధాకర్ పాల్గొన్నారు.


చిన్నగొల్లపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్

276 మందికి వైద్య పరీక్షలు

బైరెడ్డిపల్లె: మండలంలోని బేలుపల్లి సచివాలయ పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇందులో 276 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ భాస్కర్‌మొదలి, ఎంపీడీవో రాజేంద్రబాలాజీ, వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్, పద్మావతి, శోభ, సంతోష్‌కిరణ్, నితీష్ పాల్గొన్నారు.

ఇంటింటా వైద్యసేవలు కొనసాగించాలి

గుడుపల్లె: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటా వైద్య సేవలను కొనసాగించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ తెలిపారు. ఆయన శనివారం చిన్నగొల్లపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని తెలిపారు. చిన్నగొల్లపల్లెలో నిర్వహించిన వైద్య శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు యశ్వత్‌రెడ్డి, డిల్‌ఫిన్ 235 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ క్రిష్ణమూర్తి, సర్పంచ్ రుక్మిణి, ఎంపీడీవో తాజ్‌మస్రూర్, తహసీల్దార్ గుర్రప్ప పాల్గొన్నారు.


పుంగనూరు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, నాగరాజారెడ్డి


బైరెడ్డిపల్లె: బేలుపల్లెలో...


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి మురళి

జగనన్న ఆరోగ్య సురక్షలో 294 మందికి వైద్య సేవలు

శాంతిపురం: మండలంలోని కెనమాకులపల్లిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 294 మందికి వైద్య సేవలు అందించినట్టు డాక్టర్లు వంశీకృష్ణ, ప్రసాద్, ఉషారాణి, లలిత, మిధున్, శివాని తెలిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాసులు, సర్పంచ్ ఏవీ జయరాం, నాయకులు వినోద్‌కుమార్, జగదీష్, శ్రీనివాసులురెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్థిక సాయం


సుబ్బారెడ్డి భౌతిక దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లి పంచాయతీ కొతారిగడ్డకు చెందిన సుబ్బారెడ్డి (81), గొరివిమాకులపల్లి పంచాయతీ చిన్నబల్దారుకు చెందిన గంగప్ప(75) అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఆయా గ్రామాలకు చేరుకుని సుబ్బారెడ్డి, గంగప్ప కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. జెడ్పీటీసీ నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, బందార్లపల్లి సర్పంచ్ రాజ్‌గోపాల్, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణప్ప గౌడు, అశోక్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, నారాయణరెడ్డి, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే చర్యలు


భూమి పూజలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆయన శనివారం జవునపల్లి పంచాయతీ నక్కనపల్లిలో జెడ్పీ నిధులతో సీసీరోడ్ల పనులకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

బోయకొండ పోలీస్ ఔట్ పోస్టుకు ఆరుగురు సిబ్బంది


బోయకొండ పోలీస్ ఔట్ పోస్టులో సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ కృష్ణారెడ్డి

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ ఔట్ పోస్టుకు ఆరుగురు సిబ్బందిని కేటాయించినట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన శనివారం బోయకొండ పోలీస్ ఔట్ పోస్టును సందర్శించారు. బోయకొండ గంగమ్మ ఆలయానికి వచ్చే భక్తుల భద్రత కోసం ఔట్ పోస్టుకు సిబ్బందిని కేటాయించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎస్పీ రిషాంత్ రెడ్డిని ఆదేశించారు. దీంతో ఎస్పీ సూచనల మేరకు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆరుగురు సిబ్బందిని కేటాయించాలని సీఐని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, నలుగురు కానిస్టేబుళ్లు 24 గంటలూ ఔట్ పోస్టులో సేవలు అందించేలా చర్యలు తీసుకున్నట్టు సీఐ చెప్పారు.

ఆరుగురికి గాయాలు


తీవ్రంగా గాయపడిన రవి

చౌడేపల్లె: మండలంలోని రెండు చోట్ల శనివారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. చౌడేపల్లె- సోమల రోడ్డులోని సింగిరిగుంట వద్ద కారు బైక్‌ను ఢీకొంది. ఆమినిగుంట పంచాయతీ పులికోన వంకు చెందిన అంబూరు రవి(35) బైక్‌లో సోమల వైపు వెళ్తున్నాడు. ఇదేమార్గంలో సోమల నుంచి చౌడేపల్లె వైపునకు వస్తున్న కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన రవిని 108 ద్వారా మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. అలాగే చౌడేపల్లె- పుంగనూరు రోడ్డులోని గొనివానిఇండ్లు వద్ద పుంగనూరు నుంచి చౌడేపల్లె వైపునకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు గాయపడ్డారు. వారిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ


సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న హెచ్‌ఎం.మురుగేష్

కుప్పం రూరల్: కంగుంది - ముత్యాలపురం వరకు 300 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ హెచ్‌ఎం.మురుగేష్ భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సహకారంతో రూ.12 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్డు లేకపోవడంతో 100 కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నా గతంలో ఏ ప్రభుత్వమూ ముత్యాలపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించలేదని ఆరోపించారు. ఎంపీటీసీ దీపాకుమార్, నేతలు గోవిందప్ప, ధన్‌పాల్, వెంకటరామప్ప, జగన్, వెంకటరామయ్య పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' నిర్వహణపై సమీక్ష


మాట్లాడుతున్న ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి

గంగవరం: మండలంలో ఈ నెల 27వ తేదీన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ఎంపీపీ వెంకటరమణ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం 27వ తేదీన స్థానిక ఎస్‌ఎల్‌బీ కల్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జెడ్పీటీసీ పార్వతి, తహసీల్దార్ అమర్నాథ్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఇన్నోవా


ఇన్నోవాలో నుంచి మనుషులను బయటకు లాగుతున్న యువకులు

రొంపిచెర్ల: మండలంలోని కమోళ్లపల్లె వద్ద శనివారం ఇన్నోవా కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో విద్యుత్ స్తంభం విరిగింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అనంతపురానికి చెందిన దంపతులు తిరుమలకు వెళ్లి శనివారం ఇన్నోవా కారులు స్వగ్రామానికి బయలుదేరారు. రొంపిచెర్ల మండలం కమోళ్లపల్లె వద్ద వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. స్తంభం విరిగి పడింది. విద్యుత్ వైర్లు తెగి మరో లైన్ మీద పడడంతో ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫీజులు ఎగిరి పోయాయి. దీంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఫీజులు ఎగరకుండా ఉండి ఉంటే డ్రైవర్‌తో కలిసి ముగ్గురి ప్రాణాలు గాలిలో కలసిపోయేవని స్థానికులు తెలిపారు. రోడ్డు ప్రమాదం కారణంగా మదనపల్లి-తిరుపతి జాతీయ రహదారిలో వాహనాలు నిలిచి పోయాయి. పీలేరు పోలీసులు అక్కడికి చేరుకుని వాహనాలను పంపించేశారు. రొంపిచెర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వలంటీర్ల పాత్ర కీలకం


మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వలంటీర్ల పాత్ర కీలకమని ఎంపీపీ యువరాజు తెలిపారు. ఆయన శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో వలంటీర్లతో సమావేశమయ్యా రు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, పీఎం ఆయుష్మాన్ యాప్‌లతో పాటు గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియా, జగనన్న పాలవెల్లువ పథకాలను మండల ప్రజలకు చేరువ చేయడానికి వలంటీర్లు, విద్యా సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఎంపీడీవో మహ్మద్‌రఫీ, ఈఓఆర్ డీ నరేష్, ఎంఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు దశావతారాల ప్రదర్శన

పుంగనూరు: పట్టణంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బాలబాలికలతో దశావతారాల వేషధారణ, ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

అమర వీరుల త్యాగాలు మరువలేనివి


సోమలలో ర్యాలీ చేస్తున్న ఎస్ఐ వెంకట నరసింహులు, సిబ్బంది

పుంగనూరు: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని పలువురు వక్తలు తెలిపారు. గోకుల్ సర్కిల్‌లో శనివారం దళిత సేవా సంఘం ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసులకు నివాళులర్పించారు. పట్టణ సీఐ రాఘవరెడ్డి, ఎస్ఐ సుకుమార్‌ను సన్మానించారు. దళిత నాయకులు రాజు, శంకరప్ప, కృష్ణప్ప, చెన్నరాయుడు, శ్రీనివాసులు, రెడ్డెప్ప, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. సోమలలో శనివారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేముల హరినాథ, నేతలు అడుసుపల్లె సురేంద్ర, మంజునాథ, వసీం, ఏఎస్ఐ దామోదరం, హెడ్ కానిస్టేబుళ్లు మునిప్రసాద్, దేవరాజులు, మహిళా పోలీసులు ప్రసూన, మాధవి పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న పోలీసులు

వి.కోటలో..

వి.కోట: పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేనివని సీఐ లింగప్ప తెలిపారు. అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పోలీసులు, మహిళా పోలీసులు పట్టణంలో మానవ హారం, ర్యాలీ చేపట్టారు. సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేసి తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులకు రుణపడి ఉంటామన్నారు. ఎస్ఐ మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక అలంకారం


దుర్గామాతకు పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


పెద్దపంజాణి: శ్రీలలితా త్రిపుర సుందరిగా దుర్గమ్మ


పుంగనూరు: నాగపాళ్యంలో దుర్గాదేవిగా అమ్మవారు

పుంగనూరు: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పుంగనూరులోని భోగనంజుండేశ్వరస్వామి ఆలయంలో పార్వతిదేవిని పత్తితో అలంకరించారు. విరూపాక్షి మారెమ్మను కూరగాయలతో అలంకరించారు. నాగపాళ్యంలోని మార్వాడీలు అమ్మవారిని దుర్గాదేవిగా తీర్చిదిద్దారు. చాముండేశ్వరి, కన్యకా పరమేశ్వరిని ప్రత్యేకంగా అలంకరించారు. చదళ్లలో చౌడేశ్వరిదేవి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

కాళీ మాతగా అగ్రిమారెమ్మ

కుప్పం: మండలంలోని గుత్తార్లపల్లి, గుండ్లసాగరం గ్రామాల్లోని అగ్రిమారెమ్మ కాళీ మాతగా దర్శనమిచ్చారు. భక్తులకు నిర్వాహకులు ప్రసాదాలు అందజేశారు.

ధైర్యలక్ష్మిగా మలాలమ్మ

గంగవరం: మండలంలోని మేలుమాయి క్రాస్ వద్ద ఉన్న మలాలమ్మ శనివారం ధైర్యలక్ష్మిగా భక్తులను అనుగ్రహించారు. ఆలయ ధర్మకర్త చంద్రప్ప అన్న ప్రసాదాలు వితరణ చేశారు.

సరస్వతీ అలంకరణలో కన్యకా పరమేశ్వరి

బైరెడ్డిపల్లె: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కన్యకాపరమేశ్వరి, ఎస్సీ కాలనీలోని సల్లాపురమ్మ, బాటగంగమ్మ సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

బైరెడ్డిపల్లె తిప్పాచార్యులు, తీర్థం గ్రామంలో మురళీధర్‌రావు ఇంట్లో కొలువుదీర్చిన బొమ్మల కొలువు ఆకట్టుకుంటోంది. వారు 40 ఏళ్లుగా బొమ్మల కొలువు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సరస్వతి దేవిగా దుర్గమ్మ

పలమనేరు: పాతపేట ఎస్సీకాలనీలో వెలసిన దుర్గమ్మ సరస్వతి దేవీగా, ఎద్దులసంత వీధిలో ఉన్న అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీలలితా త్రిపుర సుందరిగా దుర్గమ్మ

పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేట దొరచెరువు కట్టపై ఉన్న దుర్గమ్మ శనివారం శ్రీలలితా త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఉదయం అమ్మవారికి అర్చకులు నాగరాజ గురుకుల్ ప్రత్యేక పూజలు చేశారు. నాగవేణి, యశోవర్ధన్ రెడ్డి, మాధవ రెడ్డి ఉభయదారులుగా వ్యవహరించి భక్తులకు ఉచిత తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వెంకటేశ్వరస్వామి అలంకారంలో వాసవీ మాత

రామకుప్పం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామకుప్పంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారు శనివారం వెంకటేశ్వరస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.


మీనాక్షిగా దుర్గామాత

వి.కోట: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వి.కోటలోని దుర్గామాత శనివారం మీనాక్షిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. అలాగే కన్యకాపరమేశ్వరి అమ్మవారు గంధం అలంకారంలో మీనాక్షి దేవిగా కటాక్షించారు. దుర్గామాతను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన దుర్గామాత కమ్యూనిటీ భవనాన్ని సందర్శించారు.


పుంగనూరు: కూరగాయల అలంకరణలో విరూపాక్షి మారెమ్మ


పుంగనూరు: పత్తి అలంకారంలో పార్వతిదేవి


వి.కోట: మీనాక్షి అమ్మవారిగా దర్శనమిస్తున్న దుర్గాదేవి


గంగవరం: ధైర్యలక్ష్మి అలంకరణలో మలాలమ్మ


బైరెడ్డిపల్లె : సరస్వతీదేవిగా బాట గంగమ్మ


పలమనేరు: మహాలక్ష్మిగా దుర్గమ్మ


పలమనేరు: సరస్వతి దేవిగా దుర్గమ్మ


కుప్పం: కాళీమాతగా దర్శనమిస్తున్న అగ్రిమారెమ్మ


తీర్థం గ్రామంలో ఏర్పాటుచేసిన బొమ్మల కొలువు

పకడ్బందీగా బియ్యం పంపిణీ

రామకుప్పం: మండలంలో ఎండీయూ ఆపరేటర్ల ద్వారా రేషన్ బియ్యం పంపిణీని పకడ్బందీగా చేపట్టినట్టు తహసీల్దార్ మురళి తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బందార్లపల్లి పంచాయతీకి చెందిన ఎండీయూ ఆపరేటర్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో స్థానిక వీఆర్‌వో ద్వారా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో మెషిన్లు పనిచేయని చోట ప్రత్యామ్నాయంగా బియ్యం పంపిణీ చేస్తున్నామని, ప్రజలు సంయమనం పాటించాలని కోరారు.

ఆర్డీవో మనోజ్‌కుమార్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



పలమనేరు: పలమనేరు ఆర్డీవోగా మనోజ్‌కుమార్‌రెడ్డి శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. ఆయన ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శివయ్య సాధారణ పరిపాలన శాఖకు బదిలీ అయ్యారు. డివిజన్ పరిధిలోని పెండింగ్ కేసులు, పరిపాలన, రీసర్వే తదితరాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టనున్నట్టు ఆర్డీవో మనోజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. డివిజన్‌లోని పలువురు తహసీల్దార్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

పెద్దిరెడ్డి లక్ష్మిరెడ్డి విగ్రహ ఏర్పాటుకు కృషి



స్థలాన్ని పరిశీలిస్తున్న పెద్దిరెడ్డి

సదుం: స్థానిక సీహెచ్‌సీ వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తండ్రి పెద్దిరెడ్డి లక్ష్మిరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తెలిపారు. ఆయన శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ లక్ష్మిరెడ్డి పేరున ఉన్న రూ.8 కోట్ల విలువైన స్థలాన్ని ఆస్పత్రి నిర్మాణానికి ఇచ్చినట్టు తెలిపారు. ఇక్కడ త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ పుష్పకుమారి, ఆస్పత్రి కమిటీ సభ్యులు సురేంద్ర రెడ్డి, యల్లారెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలి


మాట్లాడుతున్న జిల్లా జడ్జి భీమారావు పక్కన జడ్జీలు వాసుదేవరావు, కార్తీక్, సింధు

పుంగనూరు: కోర్టుల్లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేలా న్యాయవాదులు, అధికారులు సహకరించాలని జిల్లా జడ్జి భీమారావు ఆదేశించారు. ఆయన శనివారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టును తనిఖీ చేశారు. ఆయనకు సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సింధు, న్యాయవాదులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన న్యాయవాదులతో సమావేశమయ్యారు. సుమారు రూ.50 లక్షలతో న్యాయవాదుల కోసం నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. పుంగనూరులో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమవుతున్నాయని అభినందించారు. ఇదే తరహాలో మరిన్ని కేసులు పరిష్కరించేలా న్యాయవాదులు, అధికారులు, కక్షిదారు లు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గల్లాశివశంకర్‌నాయుడు, న్యాయవాదులు బాలాజికుమార్, హితేంద్ర, ఆనందకుమార్, సివి.రమేష్, వెంకట్రామయ్యశెట్టి పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో ఆర్డీఓ చిన్నయ్య

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు ప్రత్యేక దర్శనం కల్పించారు.